# పదచదరంగం

*సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ డిశంబరు 15, 2009.* **కూర్పు : సుశ్రీ.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | 3 | ■ | 4 | 5 | |
| | ■ | 6 | | | | | ■ |
| 7 | 8 | | | ■ | 9 | | 10 |
| 11 | | | | ■ | 12 | | |
| ■ | 13 | | ■ | 14 | ■ | 15 | |
| 16 | ■ | ■ | 17 | ■ | 18 | | ■ |
| 19 | 20 | ■ | 21 | 22 | | | 23 |
| 24 | | | | | ■ | 25 | |

## ఆధారములు

**అడ్డం:** 1. ఒక తెలుగు మాసము. (4)

4. సింహము. టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఆంధ్ర---, లాలాలజపతిరాయ్ పంజాబ్--- గా మనందరికి తెలుసు. (3)

6. ఉత్తరప్రదేశ్‌లోని (అయోధ్యలో త్రేతాయుగముతో ముడిపడిన) ఒక నదీ తీరము అస్తవ్యస్తముగా. (5)

7. IUU, UIU లు వరుసగా --గణములు. ఆంగ్లములో 'నెట్', తెలుగులో --. (4)

9. పండ్లను ముగ్గేవిధముగా గోతిలో పూడ్చి, పొగను పంపి, మూతపెట్టే పద్ధతిని ఇలా అంటారు. వెనుక నుండి ముందుకు. (3)

11. బలరాముని ఆయుధము. (4)

12. 'ముదావహము'లో 1,4,3 అక్షరములు. (3)

13. అన్నమయ్య ఈ కవితా పితామహుడు. (2)

14. సాలెపురుగు. లక్ష్మి. (1)

15. ఒక వాహనము. వెనుక నుండి ముందుకు. (2)

18. పిల్లవాడు; వాని తల్లి యొక్క తండ్రిని ఇలా పిలుస్తాడు. (2)

19. ఢీలా పడిపోవడాన్ని, -- కారిపోవడం అని కూడా అంటారు. కుడి నుండి ఎడుమకు. (2)

21. కాళ్ళకూరి నారాయణరావుగారి ప్రసిద్ధ నాటకము, పూర్ణానుస్వారముతో ముగిస్తే. అపసవ్యముగా. (5)

24. తపస్సుకై హిమాలయాలకు వెళ్తున్నామని చెప్పేవారి చేతిలో కనిపించేది. అక్షరములు అతలకుతలమైతే! (5)

25. పూర్ణానుస్వారముతో ముగిసే శ్రేష్ఠత. కుడి నుండి ఎడమకు. (2)

**నిలువు:** 1. మన శరీరములో ఒక ముఖ్యమైన భాగము. ఆంగ్లములో లివరు. (4)

2. వేంకటేశ్వరస్వామి తన కుడి చేతిని తన కాళ్ళవైపు చూపుతూ ఉండే ముద్ర. (5)

3. రోకలి. (4)

4. భుజకీర్తి. (4)

5. ఎల్లప్పుడూ పచ్చగా ఉండే చెట్లుగల అడివిని (ఎవర్‌గ్రీన్ ఫారెస్ట్) ఇలా అంటారు. పూర్ణానుస్వారముతో అంతం. (8)

8. 'రవళి'లో మొదటి అక్షరం, 'సద్గతి'లో మధ్య అక్షరం, 'ఆనప'లో అంత్యాక్షరం. (3)

10. రూపాయలో నాల్గవ వంతు. (3)

16. 'తులసీదళం' అనేది యండమూరి వీరేంద్రనాథ్ గారు వ్రాసిన ---. (3)

17. మిరియముల --- ఆరోగ్యానికి మంచిది. పూర్ణానుస్వారముతో అంతమయ్యే ఈ పదం తలక్రిందులైంది. (3)

18. సువాసన; పూవుకు 'ఇది' అబ్బినట్లు. (2)

20. ఆచూకి; ఎంత వెదకినా వారి -- తెలియలేదు. (2)

22. వరుస; పద్ధతి. పూర్ణానుస్వారముతో ముగిస్తే. (2)

23. పడవ లేదా ఓడ తలక్రిందులైంది. (2)

*తప్పులు లేకుండా, నిర్ణీత గడువులోపల ముందుగా అందుకున్న సమాధానమునకు బహుమతి ఇవ్వబడును.*

పంపవలసిన చిరునామా : **Editor, Sanghamitra, 12176 Vivacite Walk, Apt# B, St. Louis, MO 63146.**
**susri@sanghamitra.org or ainapura@yahoo.com**